ప్రజాశక్తి

గురువారం 3 జులై 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సాగు మందగమనం

చాలీచాలని వర్షాలతో రైతుల దిగాలు - తొలి నెలలో 5 శాతం మాత్రమే పైర్లు

సాగర్ కాల్వలకు నీటి విడుదలపై తొలగని సందిగ్ధం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ ఏడాది ఖరీఫ్ సాగు మందగమనంగా ఉంది. చాలీచాలని వర్షాలతో రైతులు సాగు కోసం వేగంగా అడుగులు వేయలేకపోతున్నారు. నిర్ధేశిత విస్తీర్ణంలో కేవలం 5 శాతం మాత్రమే రైతులు పొలాల్లో పైర్లు వేయగలిగారు. శ్రీశైలం జలాశయం దాదాపుగా నిండుతున్నా సాగర్ కాల్వలకు నీటి విడుదలపై ప్రభుత్వం ఇంత వరకు స్పష్టమైన ప్రకటన చేయలేదు. దీంతో ఖరీఫ్ సాగుపై జాప్యం తప్పదని రైతులు ఆందోళనలో ఉన్నారు.

ఖరీఫ్ సీజన్లో కీలకమైన జూన్ నెల ముగిసినా సాగుపై ఇంత వరకు అయోమయం తొలగలేదు. నాగార్జున సాగర్ ఆయకట్టులో నీటి విడుదల తేదీలను కూడా అధికారులు ఖరారు చేయలేదు. శ్రీశైలంలో గరిష్ట నీటి నిల్వ 885 అడుగులు కాగా బుధవారం సాయంత్రంకు 875.40 అడుగుల మేరకు నీటి నిల్వ చేరింది. రెండు రోజుల్లో శ్రీశైలం గేట్లు ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. సాగర్ జలాశయం గరిష్ట నీటి నిల్వ 590 అడుగులు కాగా ప్రస్తుతం 518 అడుగుల మేరకు ఉంది. అలాగే పులిచింతలలో కూడా నీటి నిల్వలు పెరిగాయి. పులిచింతలలో గరిష్ట నీటి నిల్వ 45.77 టిఎంసిలు కాగా ప్రస్తుతం 22 టిఎంసిల మేరకు నీటి నిల్వ ఉంది. పులి చింతల నుంచి ప్రకాశం బ్యారేజికి 4 వేల క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజికి విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. కృష్ణా పశ్చిమ డెల్టాకు కూడా నీటి విడుదలకు అధికారులు బుధవారం పచ్చజెండా ఊపారు. ప్రకాశం బ్యారేజి నుంచి తూర్పు, పశ్చిమ డెల్టాలకు కలిపి మొత్తం 5,524 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. నీటి విడుదలలో స్పష్టత లేకపోవడం వల్ల మెట్ట ప్రాంతంలో గతనెల రోజుల కాలంలో కేవలం 25 వేల ఎకరాల్లోనే సాగు జరిగింది. ప్రధానంగా గుంటూరు జిల్లాలో 60 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా ఉండగా గత 10 రోజుల్లో కేవలం వెయ్యి ఎకరాల్లోనే రైతులు విత్తనాలు చల్లారు. అలాగే పల్నాడు జిల్లాలో 2.30 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేయాల్సి ఉండగా 15 వేల ఎకరాల్లోనే సాగు జరిగింది. అపరాలు గుంటూరు జిల్లాలో 8 వేల ఎకరాలకు, పల్నాడు జిల్లాలో 60 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా ఉండగా రెండు జిల్లాల పరిధిలో కేవలం 500 ఎకరాల్లోనే సాగు చేశారు. కృష్ణా డెల్టాలో వరి సాగుపై సందిగ్ధం నెలకొంది. ఈ ఏడాది పట్టిసీమ నుంచి నీరు విడుదల చేయలేదు. పులిచింతల నుంచి వచ్చే నీటిని మాత్రమే స్వల్పంగా విడుదల చేస్తున్నారు. కృష్ణా డెల్టాలో 1.53 లక్షల ఎకరాలకు గాను కేవలం వెయ్యి వేల ఎకరాల్లోనే వెదపద్ధతిలో సాగు జరిగింది. పల్నాడు జిల్లాలో వరి సాగు ప్రారంభం కాలేదు. నారు పోయలేదు. పల్నాడు లో లక్ష ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా ఉండగా ఈ ఏడాది రైతులు నీటి విడుదల, వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. గుంటూరు జిల్లాలో మే నెలలో భారీగా వర్షాలు కురిసినా జూన్‌లో లోటు కన్పించింది. జూన్‌లో మొత్తం 97.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 65.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. పల్నాడు జిల్లాలో 20 శాతం మాత్రమే వర్షపాతం నమోదు అయిందని,80 శాతం లోటు ఉండటం వల్ల రైతులు సాగుకు తటపటాయిస్తున్నారు.

మాట్లాడుతున్న బాబురావు

2వ దఫా ల్యాండ్ పూలింగ్ ఉపసంహరించుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలో మరో దఫా ల్యాండ్ పూలింగ్ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు డిమాండ్ చేశారు. బుధవారం బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో పాశం రామారావు అధ్యక్షతన జిల్లా కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాజధాని కోసం 11 ఏళ్ల క్రితం తీసుకున్న 34వేల ఎకరాలు, ప్రభుత్వ భూమితో కలిపి 54వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి అందుబాటులో ఉండగా మరో 44వేల ఎకరాలు తీసుకోవటానికి నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. గతంలో తీసుకున్న భూమికి సంబంధించి ల్యాండ్‌పూలింగ్‌లో ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి లేదని, రైతుల ప్లాట్లు అభివృద్ధి చేయలేదని, అక్కడి కూలీల జీవితాలు కూడా మెరుగుపడలేదన్నారు. ఈ నేపథ్యంలో రాజధానిని అభివృద్ధి చేయాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. రాజధాని ప్రాంత ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, అందరికీ ఉపాధి చూపిస్తామని గతంలో హామీలు అమలు కాలేదన్నారు. ఊరూర అన్న క్యాంటిన్లు, సంవత్సరం పొడవునా ఉపాధి హామీ పనులు కల్పన, పేదలందరికీ ఇళ్ల స్థలాలు వంటి ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదన్నారు. ఇప్పుడు మళ్లీ 44వేల ఎకరాలు అంటే రైతులకు నమ్మకం లేదన్నారు. రాజధాని నిర్మాణ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, రూ.1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. ఇప్పుడు కూడా అప్పుల పేరుతో ప్రపంచబ్యాంక్, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఇతర ఆర్థిక సంస్థల నుండి అప్పులు తీసుకువచ్చి రాజధాని నిర్మాణం చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం నిధులివ్వట్లేదన్నారు. గతంలో తీసుకున్న భూములకే నిధులు లేకపోతే, ఇప్పుడు తీసుకునే భూముల్ని ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేయాల న్నారు. రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ని ఉపసంహరించుకోవాలని, రైల్వేకు, ఓటర్ రింగ్ రోడ్డుకు భూములు అవసరమైతే దాని కోసం ఏమి చేయాలి, రైతులకు ఎలా న్యాయం చేయాలనేది ఆలోచించవచ్చన్నారు. దగ్గరలో గన్నవ వరం విమానాశ్రయం ఉన్నా అంతర్జాతీయ విమానాశ్రయం పేరుతో

2 లో

నిరసనలపై ఆంక్షలు ఎత్తివేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ నిరంతరం, శాశ్వతంగా అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ప్రకటించడాన్ని సిపిఎం పార్టీ గుంటూరు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంలో 1861 లో పోలీస్ చట్టం అమలులోకి వచ్చిందని, ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను వ్యతిరేకించే వ్యక్తులు, సంస్థల కార్యకలాపాలను నిరోధించేందుకు ఈ చట్టం తీసుకొచ్చారన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 165 ఏళ్ల నాటి బ్రిటిష్ నిరంకుశ చట్టాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రభుత్వ విధానాలపై నిరసనలు వ్యక్తం చేసే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ నేపథ్యంలో కాలం చెల్లిన బ్రిటిష్ కాలంనాటి చట్ట నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనుకోవటం, అందుకు అనుగుణంగా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రకటనలు చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.

జిల్లా పోలీసు అధికారుల ప్రకటన ప్రకారం సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు, బందులు చేయాలంటే వారం రోజుల ముందుగానే పోలీసుల అనుమతి తీసుకోవాలని ప్రకటించడమే కాక ఇలాంటి నిరంకుశ విధానాలు శాశ్వతంగా అమలులో ఉంటాయని చెప్పడం ప్రజాస్వామిక వాదుల గొంతునొక్కడే అవుతుందన్నారు. గుంటూరు జిల్లా పోలీసు అధికారులు తక్షణమే తమ ప్రకటనను విరమించుకోవాలని, రాజ్యాంగ బద్ధంగా ప్రజల నిరసన తెలిపే హక్కును పరిరక్షించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల వినూత్న నిరసన

లోపలి పేజీల్లో

నేడు ప్రైవేట్ పాఠశాలల మూసివేత

బంద్‌కు పిలుపిచ్చిన యాజమాన్యాలు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యాహక్కు చట్టం 12.(1)సి ప్రకారం ఉచిత సీట్ల అడ్మిషన్ల విషయంలో కొందరు అధికారుల చర్యలను నిరశిస్తూ నేడు ప్రైవేటు యాజమాన్యాల అసోసియేషన్ల పిలుపు మేరకు ప్రైవేటు పాఠశాలల బంద్ పాటిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులకు యాజమాన్యాలు సంక్షిప్త సందేశాలు పంపించాయి. విజయనగరం, విశాఖ పట్నంలో ఆర్‌టిఈ సీట్ల అడ్మిషన్ల విషయంలో పలు పాఠశాలల గుర్తింపును రద్దు చేయ టాన్ని నిరశిస్తూ, వారికి సంఘీబావంగా బంద్ పాటిస్తు న్నట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. కాగా జిల్లాలో విద్యాశాఖ అధి కారులకు ఎలాంటి బంద్ నోటీసు ఇవ్వలేదని డిఇఒ తెలిపారు.

2వ దఫా ల్యాండ్ పూలింగ్ ఉపసంహరించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

భూములు తీసుకోవటం సరికాదన్నారు. మరో వైపు రాష్ట్రంలో విద్యుత్ భారాలు పెరిగిపోయాయని, జనమంతా గగ్గోలు పెడుతున్నారని, ప్రభుత్వం విద్యుత్ భారాలు తగ్గించాలని, అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను ఉపసంహ రించుకోవాలని, సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.భావన్నా రాయణ, ఈమని అప్పారావు, కె.నళినికాంత్, బి.వెంకటే శ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

జిడిసిసి బ్యాంక్ నూతన సీఈఓను అభినందించిన అసోసియేషన్

ప్రజాశక్తి - తెనాలి

గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. అజయ్ కిషోర్ కుమార్‌ను జిడిసిసిబి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులు సుంకర శ్రీనివాసన్, కోనేరు బాలాజి ప్రసాద్ అభినందించారు. బ్యాంకు కార్యాలయంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సీఈఓకు వివరించారు. ఉద్యోగుల సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని సీఈఓ హామీ ఇచ్చారని, బ్యాంకు అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదని దానికి అనుగుణంగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

డంపర్‌బిన్‌లు లేని నగరంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-గుంటూరు

డంపర్ బిన్‌లు లేని నగరంగా గుంటూరును తీర్చిదిద్దేలా పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో పారిశుధ్య పనులపై ఎమ్మెల్యే బి.రామాంజనేయులతో కలిసి కార్పొరేటర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య విభాగంలో సమూల మార్పులు చేపడున్నామని 23 శానిటరీ డివిజన్లను, తొలుత 32కి, ప్రస్తుతం ఎన్నికల వార్డుకు ఒకటి చొప్పున 57 డివిజన్లగా పెంపుదల చేశామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు నగరం రోజు రోజుకీ విస్తరిస్తుందని, అ అందుకు తగిన విధంగా ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్‌ఓలు(ఇంచార్జి) రామారావు, సోమ శేఖర్, ఎస్ఎస్ ఐజాక్, కార్పోరేటర్లు, ఇన్స్పెక్టర్లు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు అమలు చేయాలని తదితర డిమాండ్స్ పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట ఆకులు తింటూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ఇంజినీరింగ్ విభాగం జిల్లా కన్వీనర్ పూనేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు, పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే అతి తక్కువ వేతనాలతో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల కుటుంబాలు ఏవిధంగా జీవనం కొనసాగిస్తాయని ప్రశ్నించారు. గత 6 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెంచకుండా తీవ్రమైన అన్యాయం చేస్తుందని, జీతాలు పెంచాలని కోరుతూ అధికారులకు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పెడచెవిన పెడుతుందని విమర్శించారు. తాము గొంతెమ్మ కోర్కెలు ఏమి కోరడం లేదని జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని, గత సమ్మె సందర్భంగా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని కోరారు. జూలై 4న విజయవాడలో జరిగే మహాధర్నాలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ముత్యాలరావు, ఇంజనీరింగ్ విభాగం నగర కో-కన్వీనర్ లలిత కుమారి, నాయకులు పాశం పూర్ణచంద్రరావు, దుర్గాప్రసాద్, భాష, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నోట్లో ఆకులు పెట్టుకొని నిరసన తెలియజేస్తున్న కార్మికులు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండాలక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో గత ఏడు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవట్లేదని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అన్నారు. గుంటూరు నగర భవన నిర్మాణ కార్మికుల సంఘం 11వ మహాసభ దొడ్డా కోటేశ్వరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సంఘం గుంటూరు నగర పశ్చిమ కార్యదర్శి షేక్ ఖాసింవలి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో పనులు లేక, ప్రభుత్వం ఆదుకోకపోవటం, ఇసుక కొరత సమస్యల వల్ల కుటుంబాలు కూడా గడవక కార్మికులు ఇబ్బంది పడ్డారన్నారు. కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాల్సిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించి, బోర్డును నిర్వీర్యం చేశారన్నారు. కార్మికులు దరఖాస్తులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవట్లేదన్నారు. పోరాటాల ఫలితంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డులకు చైర్మన్‌లను నియమించారని, తిరిగి బోర్డు ద్వారా పథకాలు అమలయ్యే వరకూ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా జులై 23, 24, 25 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్న యూనియన్ 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 28 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా దొడ్డా కోటేశ్వరావు, షేక్ ఖాసింవలి, ఉపాధ్యక్షులుగా షేక్ బాషా, బి. సత్యనారాయణ, ములకా గణేష్, సహాయ కార్యదర్శులుగా సీతారామయ్య, షేక్ ఖల్లీ మేస్త్రి, షేక్ బాషు ట్రెజరర్‌గా శ్రీపాన పద్మనాభుడు గౌరవ అధ్యక్షులుగా ఆదినికల్సన్ సహా మరికొంత మంది సభ్యులతో కమిటీ ఎన్నికైంది.

మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

సింగయ్య దేహంపై తీవ్ర గాయాలు

అన్ని కోణాల్లో దర్యాప్తు : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత నెల 18న గుంటూరులో వైసిపి నిర్వహిం చిన ర్యాలీలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కాన్వాయ్ కింద పడి చీలి సింగయ్య మృతి చెందిన ఘటనపై దర్యాప్తు కొనసాగు తుందని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. గుంటూరులో పట్టాభిపురం పోలీసు స్టేషన్‌లో బుధవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడారు. తన భర్త మరణంపై అనుమానాలు ఉన్నాయని సింగయ్య భార్య లూర్దు మేరీ చేసిన ప్రకటనను పరిశీలిస్తున్నామన్నారు. ఈ కేసు విషయంలో మేము ప్రతి విషయాన్ని పరిగణనలోకి

తీసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి చాలా వీడియో ఫుటేజ్ లు, డ్రోన్ ఇమేజ్ దొరి కాయన్నారు. ఆ ఫుటేజ్ నీ నిర్ధారించడానికి ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరికీ పంపడం జరిగిందన్నారు. ఆ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ నుండి వచ్చిన రిపోర్టులో ఆ వీడియో ఫుటేజ్లు, డ్రోన్ ఫుటేజ్, ఎడిట్ కానీ మార్ఫింగ్ కానీ చేసినవి కాదు అని తెలిపారు. ఈ విషయంలో పోస్ట్ మార్టం రిపోర్ట్ పరిశీలించినప్పుడు సదరు సింగయ్య యొక్క రైట్ సైడ్ చెస్ట్ మీద లేసరేటింగ్ గాయం, చెస్ట్ రిబ్స్ ఫ్రాక్చర్ అయ్యి లంగ్స్ లోనికి గుచ్చు కోవడం వలన చెస్ట్ లో కొంచెం బ్లడ్ కూడా ఉందని, లివర్ కూడా లేసరేట్ అయిందని పోస్టుమార్టం నివేదికలో వచ్చిందన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో బుధవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అన్ని పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశామన్నారు. జూలై 5వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రికార్డుల నిర్వహణ, కేసులు, పీడీ యాక్ట్, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లకు సంబంధిం చిన వివరాల నవీకరణ, మహిళ పోలీస్ సమస్యలు, బీట్ నిర్వహణ, ట్రాఫిక్ ఇబ్బందులు మొదలగు పలు అంశాలపై సమీక్ష చేశారు. డిఎస్‌పి అరవింద్, సిఐ అలహరి శ్రీనివాస్, పట్టా భిపురం సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నరహరి పాల్గొన్నారు.

పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు చూపించండి

ప్రజాశక్తి- తాడేపల్లి

10 సంవత్సరాల క్రితం రాజధాని నిర్మాణానికి పులింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇంతవరకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వలేదని, వెంటనే తమకు ప్లాట్లు ఇవ్వాలని రాజధాని రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బుధవారం రాజధాని లో భాగమైన పెనుమాక, ఉండవల్లి గ్రామాల్లో రైతు సంఘం నాయకులు పర్యటించి రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెనుమాకలో రాజధాని రైతు సంఘం బాధ్యులు కే ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు వై కేశవరావు, జొన్నా శివశంకరరావు మాట్లాడారు. 10 సంవత్సరాల క్రితం రైతులు పొలాలను పూలింగ్‌లో ఇచ్చిన ఇంతవరకు తమ ప్లాట్లు ఎక్కడున్నాయో తమకే తెలియదని రైతుల ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్లాట్‌లలో మనిషి వెళ్ళటానికి వీలు లేకుండా పిచ్చి కంప పెరిగి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన 33,500 ఎకరాలు భూమిని అభివృద్ధి చేయకుండా మరల చంద్రబాబు 45 వేల ఎకరాలు తీసుకోవడానికి జీవో ఇవ్వడం అభ్యంతరం అన్నారు. మొదట ఇచ్చిన రైతుల భూమి అభివవృద్ధి చేయకుండా, రెండోసారి మరలా భూములు తీసుకోవటం, మొదటసారి భూములు

ఇచ్చిన రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. టిడిఆర్ బాండు వల్ల రైతులకు ఇంతవరకు ఎలాంటి ప్రయోజనం లేదు అని చెప్పారు. బుధవారం రైతు సంఘం బృందం 10 గ్రామాలు సందర్శించినట్లు చెప్పారు. వివిధ గ్రామాల రైతులు చెప్పిన అభిప్రాయాలు కు అనుగుణంగా సి ఆర్ డి ఏ అధికారు లు,రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఈ 29 గ్రామాల రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పర్యటనలో మండల రైతు సంఘ బాధ్యులు దొంతి రెడ్డి వెంకట రెడ్డి,రాజధాని రైతు సంఘ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు,రైతు సంఘం సభ్యులు నాగేశ్వరరావు, బాకీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మలేరియా విభాగం హెల్త్ అసిస్టెంట్ మహేష్ మృతి

ప్రజాశక్తి తెనాలి

గుత్తికొండ మహేష్ (ఫైల్ ఫోటో)

స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాలలోని మలేరియా సబ్ యూనిట్ కార్యాల యంలో మలేరియా హెల్త్‌అసిస్టెంట్‌గా పని చేస్తున్న గుత్తికొండ మహేష్ బాబు (45) బుధవారం గుండె పోటుతో మృతి చెందారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, యూనిట్ సిబ్బంది ఎస్ ఉమాకాంత్, వి పున్నారెడ్డి, ఎ బాలచంద్రమౌళి, జి రవికుమార్ శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, డి శివ నాగమల్లేశ్వరరావు, మహేష్ భౌతిక ఆయన సందర్శించి నివాళులర్పించారు.

వృద్ధురాలిని పలుకరిస్తున్న మంత్రి లోకేష్

తాడేపల్లి మహానాడులో లోకేష్ పర్యటన

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడే పల్లి మహానాడులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక శాసనసభ్యులు, ఐటీ శాఖ మంత్రి పర్యటించారు. స్థానిక టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున మంత్రి లోకేష్ కు స్వాగతం పలికాయి. ఇంటింటికి వెళ్తూ ఏడాది పాలనలో తమ ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు లోకేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంకటరావుతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పింఛను సొమ్ము గోల్ మాల్

రూ.9.50 లక్షలు సొంతానికి వాడుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్ చరణ్

ప్రజాశక్తి - యడ్లపాడు

నాలుగు నెలల తర్వాత వెలుగులోకి పల్నాడు జిల్లా యడ్లపాడులో సామాజిక పింఛను నగదు గోల్ మాల్ అయిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మండల కేంద్రమైన యడ్లపాడు 1, 2 సచివాలయాల పరిధిలో చోటుచేసుకుంది సచివాలయం 1 వెల్ఫేర్ అసిస్టెంట్ చరణ్ తేజ రెండవ సచివాలయానికి కూడా ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నాడు. సచివాలయాల పరిధిలో పింఛన్ల పంపిణీని వెల్ఫేర్ అసిస్టెంటికే అప్పగించారు. ప్రతి నెలా పింఛన్ పంపిణీ అనంతరం మిగులు నగదును 7వ తేదీ లోపు చలనా లేదా ఆన్లైన్, యూపీఐ ద్వారా ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలి. ఇలా అతని వద్ద నుంచి నాలుగు నెలల కాలం లో యడ్లపాడు-1 సచివాలయ పరిధిలో పంపిణీ కాని పింఛన్ల నగదు రూ.4.77 లక్షలు, యడ్లపాడు-2 విధిలో రూ.4,73,500 కలిపి మొత్తం రూ.9,50,500 సొంతానికి వాడుకున్నట్లు అధికారులు తేల్చారు. ఉద్యోగి వాడుకున్న మొత్తాన్ని తిరిగి ప్రభుత్వ ఖాతాకు జమచేయించేందుకు కసరత్తు చేస్తున్నారు. నిధులు - జమకాని విషయాన్ని డీఆర్డీఏ అధికారులు ఎప్పటికప్పుడు ఎంపీడీవో దఅష్టికి తెచ్చారు. ఈ విషమై సదరు ఉద్యోగిని ప్రశ్నించగా తనకున్న సాంకేతిక పరిజ్ఞానంతో గతంలో చెల్లించిన చలానాలలో మార్పులు చేసి, ప్రస్తుత నెలల్లో జమ చేసినట్లుగా చూపించేవాడు. సాంకేతిక లోపంతో డీఆర్డీఏ వెబ్ సైట్ లో కనిపించడం లేదని నమ్మించాడు కొన్ని సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు వాస్తవంగా జమచే వి కూడా ఆన్లైన్లో కన్పించకపోవడంతో ఎంపీడీవోకు ఎలాంటి అనుమానం రాలేదు. నాలుగు కిందట డీఆర్డీఏ అధికారులు చలానాలు తీసుకుని జిల్లా కార్యాలయానికి రావాల్సిందిగా సూచించి అక్కడ పరిశీలించగా.. సదరు చలానా నంబర్లు సరిపోలేదు. దీంతో వెల్ఫేర్ అసిస్టెంట్ ను నిలదీయగ నగదు సొంతానికి వాడుకున్నట్లు అంగీకరించాడు. ఈ విషయమై ఎంపీడీవో హేమలత దేవిని వివరణ అడగగా 24 గంటల్లోపు నగదు చెల్లించమని చెప్పామని లేని పక్షంలో కేసు నమోదు చేస్తామని తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ రమేష్

ముగ్గురు దొంగలు అరెస్ట్, 11 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

బైక్ లు చోరీలు చేసే ముఠాను ప్రణాళిక ప్రకారం పట్టుకున్నమని పట్టణ సి.ఐ. రమేష్ బుధవారం నాడు విలేకరులతో అన్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో చోరి అయిన రక రకాలుగా కంపెనీల బైకులు చోరీలు చేస్తున్న ముగ్గురు దొంగలను, 11 బైకులు స్వాధీనం చేశా మన్నారు. చిలకలూరిపేట కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

మృతుని ఆచూకీ తెలపండి

ప్రజాశక్తి - చేబ్రోలు

గుర్తుతెలియని మృతుని వివరాల ఆచూకీ కొరకు బుధవారం చేసిన చేబ్రోలు ఎస్ఐ డి.వెంకటకృష్ణ ఫొటో విడుదల చేశారు. ఆదివారం తెల్లవారు జామున సుమారు చేబ్రోలు మండలం, గరువుపాలెం దగ్గర ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు 33 సంవత్సరాలు. గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. 108 అంబులెన్సులో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం గుంటూరు జనరల్ ఆసుపత్రి కి తరలించారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం చనిపోయాడని తెలిపారు. మృతదేహాన్ని జి జి హెచ్ మార్చురీ లో ఉంచారు. మఅతిచెందిన గుర్తు తెలియని వ్యక్తిని గురించి ఎవరికైనా తెలిస్తే వెంటనే చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఫోన్ నెంబర్ 8688831384 కు గాని లేదా చేబ్రోలు పోలీస్ స్టేషన్ నెంబర్ 08644-254233 నెంబర్‌కి కాల్ చేసి సమాచారం తెలపాలని ఎస్ఐ డి.వెంకటకృష్ణ తెలిపారు.

దస్తావేజులు పోయినవి

గుంటి రఘు, తండ్రి: సుబ్బారావు అను నా తాలూకు ఆస్తికి సంబంధించిన నెం. 2245/1980రు గల లింకు దస్తావేజును ది. 28.06.2025వ తేదిన చిలకలూరిపేట మండలం, బొప్పూడి వార్డు సచివాలయము నుండి చిలకలూరిపేటకు వస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. కావున దస్తావేజు దొరికిన వారు దయచేసి నాకు అందించగలరని మనవి.

చిరునామా:
గుంటి రఘు, తండ్రి: సుబ్బారావు,
డోర్ నెం.1-616, బ్యాంకు కాలనీ,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం. **9502414433.**

లింకు దస్తావేజులు పోయినవి

తేలప్రోలు శ్రీనివాసరావు, తండ్రి కృష్ణారావు అను నా తాలూకు ఆస్తికి సంబంధించిన నెం. లి2557/2000రు గల లింకు దస్తావేజును ది.09.06.2025వ తేదిన చిలకలూరిపేట మండలం గోపాళంవారిపాలెం నుండి బొప్పూడి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. కావున దస్తావేజు దొరికిన వారు దయచేసి నాకు అందించ గలరని మనవి.

చిరునామా:
తేలప్రోలు శ్రీనివాసరావు, చిలకలూరిపేట,
పల్నాడు జిల్లా. సెల్ నెం. **8106154224.**

LOSS OF PASSPORT

I, **Koduru Srinivasarao S/o Anjaneyulu** R/o D.No:16-1-244, East Bazar, Narasaraopet, Palnadu Dt, AP-522601. I Lost my **Orginal Passport No.H1310789,** While I am House Shifting from Ground Floor to First Floor... on 20/06/2025. If anybody found it please Inform me on above address & Cont: **9885130116.**

LOSS OF PASSPORT

I, **Koduru Ramya W/o Koduru Srinivasarao** R/o D.No:16-1-244, East Bazar, Narasaraopet, Palnadu Dt, AP-522601. I Lost my **Orginal Passport No.K6423147,** While I am House Shifting from Ground Floor to First Floor... on 20/06/2025, If anybody found it please Inform me on above address & Cont: **9885130116.**

In the court of the IInd Addl. District Judge, Guntur
I.A. 1211/2022 in O.S. 159/2014

Between:
Nimmagadda Rama Brahma Sastry .... Petitioner/ Plaintiff
Vs.
R1 : Kota Lakshma Reddy, S/o Koti Reddy R/o Adavithakkellapadu Village, Guntur Rural (M), Guntur (Dist.)
R2 : Bandarupalli Dilip Kumar, S/o Nageswara Rao, Advocate, R/o 1st Line, 1st Cross Road, Ashok Nagar, Guntur City .... Respondents / Defendants

ఈ నెంబరులో పిటీషనరు Main suit Dismiss for Default అగుట వలన Restoration కొరకు సదరు పిటీషను దాఖలు చేసి శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం మీకు అనేక సార్లు కోర్టు నుండి నోటీసులు పంపియున్నాను. మీరు తీసుకొనక కాలయాపన చేయుట వలన శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్ కొరకు ఆర్డర్ చేసియున్నారు. కావున ది. 21-7-2025 న ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గాని పై కోర్టుకు వచ్చి ఆక్షేపణలు తెలుపుకొనగలరు. అట్లు కాని యెడల మీ పరోక్షమున విచారణ తీర్మానించ బడును. యిందుమూలంగా తెలియజేయటమైనది.

M.S.P.V. Ramana MUrthy,
Advocate, Guntur

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, PIDUGURALLA
E.P. No. 8/2024 in O.S.No. 225/2019

బిట్వీన్ :
కందుకూరి విజయలక్ష్మి ... డిహెచ్ఆర్
మరియు
కొనకండ్ల కాశీరామారావు, తండ్రి పూర్ణచంద్రరావు
నివాసం : పిడుగురాళ్ళ టౌన్, మండలం,
పల్నాడుజిల్లా - 522413 .... జెడిఆర్

పై ఇ.పి.లోని (జెడిఆర్)కు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను పలుమార్లు ఇ.పి. నోటీసులు పంపిననూ జెడిఆర్ తీసుకొనక కాలయాపన చేయుచున్నాడు. మరియు జెడిఆర్ గత కొంతకాలంగా ఇక్కడ ఉండటం లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా ఇ.పి. నోటీసులు జెడిఆర్‌కి అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 22-7-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేటు గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఇ.పి.ని మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ,
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.
ఫోన్ : 9440668769

గౌరవ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఇ.పి. నెం. 206/2024 ఇన్
ఓ.యస్. నెం. 646/2023

బిట్వీన్
దేశబోయిన పోతురాజు ... డిక్రీ హోల్డర్
మరియు
తుల్లిమిల్లి గోపి .... జడ్జిమెంట్ డెటార్
టు
తుల్లిమిల్లి గోపి, తండ్రి : లేటు చింతయ్య, వయస్సు 35 సం॥లు, హిందువు, వ్యవసాయం, డోర్ నెం. 62, యాదవపాలెం, అత్తోట, కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

పైన పేర్కొన్న అమలు దావా పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. గౌ॥ కోర్టు వారు దినపత్రిక ద్వారా మీకు నోటీసులు పంపవలసినదిగా ఆదేశించియున్నారు. కావున మీరు ది. 24-7-2025 తేదీన పైన పేర్కొన్న గౌ॥ న్యాయస్థానం లో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొన వలసినది. లేనిచో మీ పరోక్షములో తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

గౌ॥ కోర్టువారి ఆదేశములతో
వాయిదాతేది : 24-7-2025

నన్నపనేని మాధవరావు,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి, గుంటూరు
ఓ.యస్.నెం. 717/2019

బిట్వీన్ :
డొక్కు వెంకట్రావు ....వాది
వర్సెస్
వంగవీటి రాధాకృష్ణమూర్తి .... ప్రతివాది
టు
వంగవీటి రాధాకృష్ణమూర్తి, తండ్రి : గోపాలకృష్ణ, డోర్ నెం.28-8-307, 1వ లైన్, అశోక్‌నగర్, గుంటూరు.

వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం ప్రతివాది పై నెంబరు దావా దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా ముట్టక కాలయాపన చేయుచున్నందున ది. 4-7-2025 ఉదయం 10-30 గం.లకు మీరుగానీ, మీ తరపున వకీలు గాని హాజరయి ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపగలరు. అట్లుగాక మీ పరోక్షమున దావాను కోర్టువారు తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 4-7-2025
గుంటూరు.
ది.28-6-2025

కె.గోపాలకృష్ణ,
అడ్వకేట్ & నోటరీ
6/18 బ్రాడీపేట, గుంటూరు.
సెల్ : 9885450193.

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.244/2020

బిట్వీన్
పోతినేని వెంకట సుబ్బమ్మ ...... వాది
మరియు
బత్తుల వెంకటేశ్వర రావు ..... ప్రతివాది
ప్రతివాది చిరునామా : బత్తుల వెంకటేశ్వర రావు S/o రామారావు, MRF టైర్స్ బిసినెస్, మెయిన్ రోడ్, D.No. 12-67, ధరణికోట, అమరావతి మండలం, పల్నాడు జిల్లా.

పై దావాలో వాది అయిన పోతినేని వెంకట సుబ్బమ్మ గారు మీపై మీరు తీసుకున్న రుణం వసూలు నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపియున్నను మీరు తీసుకోకుండా త్రిప్పి పంపుచూ కాలయాపన చేయు చున్నారు. కావున పై దావాను కోర్టువారు ది. 17.07.2025 వ తేదీన మీకు పేపరు పబ్లికేషన్ ద్వారా వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారు ఎదుట మీరు స్వయంగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసి వున్నది. మరియు I.A.534/2020, నెంబర్‌న మీ తాలూకు స్థిరాస్తి ని ఫైల్ జప్తు చేయమని కోరుచు కూడా పిటిషన్ వేసి ఉన్నందున అట్టి పిటిషన్ లో కూడా మీకు ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయుట మైనది లేనియెడల దావా మరియు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును. కావున ఇందుమూలంగా మీకు తెలియచేయటమైనది.

"కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు"
వాయిదాతేది : 17.07.2025

ఇట్లు
సిహెచ్.చిన సత్యనారాయణ,
అడ్వకేట్, ఎం.ఎ., బి.ఎల్.,
సత్తెనపల్లి.

తేది : 02.07.2025
సత్తెనపల్లి.

In The Court of the Principal Civil Judge (Senior Division) at: Bapatla.
E.P.NO:18/2024.
In
O.S.NO:20/2018.

Between.
Chapala Baji Babu ....Dhr.
V/s
Govada Prasad Rao (Died) and Others ....Jdr

NOTICE.

JDR.4) govada Prasad S/o late Prasad Rao. Hindu age 26 years, Cultivator, R/o Uppara Palam Village, Ponnuru mandal, Guntur district.

పై నెంబరు E.P.NO: 18/2024లో మీ నోటీసు నిమిత్తం ది14-07-2025 కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హాజరై సంజాయిషీ చెప్పుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేదీ.14-7-2025.

ఇట్లు
I. Suresh Babu,
DHR తరపు న్యాయవాది,
బాపట్ల.
Cell No:9440916824.

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, పిడుగురాళ్ళ
O.S. No. 62/2024

బిట్వీన్:
నల్లపాటి రామకోటమ్మ ....వాది
మరియు
ధీకొండ ఆంజనేయులు & 3 అదర్స్ ... ప్రతివాదులు
టు,
1) ధీకొండ ఆంజనేయులు, తండ్రి : సుందరరావు, అడ్రస్ : డోర్ నెం. 2-86, చెరువుకట్ట బజారు, పిడుగురాళ్ళ టౌన్ & మండలం, పల్నాడుజిల్లా.
2) షేక్ జాన్‌షా, తండ్రి : ఖాసిం సాహెబ్, అడ్రస్: డోర్ నెం. 9-9, మసీదు సెంటర్, దాచేపల్లి టౌన్ & మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాను వాది పర్మినెంట్ ఇంజక్షన్ కొరకు మీ ఇరువురు మరియు మరో ఇద్దరిపై దాఖలు చేసివున్నారు. ఈ దావాతోపాటు టెంపరరీ ఇంజక్షన్ కొరకు ఐ.ఎ. నెం. 222/2024 పిటీషన్ కూడా వేసివునానడు. సదరు దావా మరియు ఐ.ఎ. పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీ ఇరువురికి పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు ఇరువురు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొని వుండలేదు. కావున పైన తెలిపిన దావా మరియు ఐ.ఎ. పిటీషన్‌లలో మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవటానికి శ్రీ కోర్టువారు ది. 22-7-2025వ తేదీన వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు ఇరువురూ స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు దావా మరియు పిటీషన్‌లలో మీ పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

చిలకా చంద్రశేఖర్,
అడ్వకేట్, సత్తెనపల్లి, పల్నాడుజిల్లా.
సెల్ : 8328236863

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: PIDUGURALLA
I.A. No.80/2020 in O.S. No. 26/2020

బిట్వీన్ :
కందుకూరి సంపూర్ణమ్మ .... వాది
మరియు
D1 M/s. శ్రీ లలిత జువలర్స్ ఇట్స్ రిప్రజెంటివ్ కూనాగు భాస్కరరావు ... ప్రతివాదులు
D2 కూనాగు భాస్కరరావు, తండ్రి : శ్రీ రంగయ్య
D3 కూనాగు రవి ప్రసాద్ తండ్రి : శ్రీ రంగయ్య
D4 భావనాశి ఆంజనేయులు తండ్రి : లక్ష్మీ నరసింహ
D5 కూనాగు సునంద భర్త : కూనాగు భాస్కరరావు.
R/o Piduguralla Town & Mandal, Palnadu | District - 522413.

పై దావాలోని ప్రతివాదులు అయిన D1 & D2 మరియు D5 రిజిష్టరు పోస్టు ద్వారాను మరియు కోర్టు ద్వారాను పలుమార్లు దావా సమన్లు, ఐ.ఏ. నోటీసులు పంపిననూ D1&D2 మరియు D5 గత కొంతకాలంగా ఇక్కడ ఉండటం లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు ఈ మరియు ఐ.ఏ. నోటీసులు అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 24-7-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు కోర్టుకు మీరు కానీ మీ అడ్వకేటు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 9440668769.

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, పిడుగురాళ్ళ
O.S. No. 61/2024

బిట్వీన్:
నల్లపాటి శశికళ ....వాది
మరియు
ధీకొండ ఆంజనేయులు & 3 అదర్స్ ... ప్రతివాదులు
టు,
1) ధీకొండ ఆంజనేయులు, తండ్రి : సుందరరావు, అడ్రస్ : డోర్ నెం. 2-86, చెరువుకట్ట బజారు, పిడుగురాళ్ళ టౌన్ & మండలం, పల్నాడుజిల్లా.
2) షేక్ జాన్‌షా, తండ్రి : ఖాసిం సాహెబ్, అడ్రస్: డోర్ నెం. 9-9, మసీదు సెంటర్, దాచేపల్లి టౌన్ & మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాను వాది పర్మినెంట్ ఇంజక్షన్ కొరకు మీ ఇరువురు మరియు మరో ఇద్దరిపై దాఖలు చేసివున్నారు. ఈ దావాతోపాటు టెంపరరీ ఇంజక్షన్ కొరకు ఐ.ఎ. నెం. 222/2024 పిటీషన్ కూడా వేసివునానడు. సదరు దావా మరియు ఐ.ఎ. పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీ ఇరువురికి పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు ఇరువురు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొని వుండలేదు. కావున పైన తెలిపిన దావా మరియు ఐ.ఎ. పిటీషన్‌లలో మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవటానికి శ్రీ కోర్టువారు ది. 22-7-2025వ తేదీన వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు ఇరువురూ స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు దావా మరియు పిటీషన్‌లలో మీ పరోక్షంగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

చిలకా చంద్రశేఖర్,
అడ్వకేట్, సత్తెనపల్లి, పల్నాడుజిల్లా.
సెల్ : 8328236863

జగన్ పొర్లుదండాలు పెట్టినా ప్రజలు నమ్మరు

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి -వినుకొండ

రాష్ట్రంలో జగన్ మళ్లీ పాదయాత్రలు కాదుకదా పొర్లు దండాలు పెట్టినా ప్రజలు అతడిని నమ్మే పరిస్థితుల్లో లేరని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చంపండి, నరకండి, కాల్చండి అంటూ యువతను తప్పుదోవ పట్టించాలని, పరిశ్రమలు రాకుండా చేయాలని బెదిరింపులతో భయభ్రాంతులకు గురిచేయాలన్నదే అతడి కుయుక్తులుగా కనిపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శావల్యాపురం మండలం కనమర్లపూడిలో సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆంజనేయులు ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయాలతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఫోన్‌లను గన్నులుగా వాడాలంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. కార్యక్రమంలో పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న విమల, నాయకులు

స్మార్ట్ మీటర్లు బిగించకుండా అడ్డుకోండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మన ఇళ్ళకు బాగున్న కరెంటు మీటర్లు తొలగించి అదాని స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తున్న అదానీ సిబ్బందిని అడ్డుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి విమల అన్నారు. బుధవారం పట్టణంలోని 21వ వార్డులో ఇంటిం టికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గత వైసిపి ప్రభు త్వంలో అదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టమని పిలుపు ఇచ్చిన ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు నారా లోకేష్ అధికారంలోకి వచ్చాక స్మార్ట్ మీటర్లు బిగించడం సిగ్గుచేటని అన్నారు. మీటర్ రేటు రూ.12 నుంచి రూ.17వేల వరకు మన వద్దే వసూలు చేస్తారనీ, ఈ స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉన్నదని అన్నారు. స్మార్ట్ మీటర్లను ఇప్పటికే కమర్షియల్ షాపులకు బిగించారని ఇకనుండి బాగున్న పాత మీటర్లను పీకివేసి ప్రధాని స్మార్ట్ మీటర్లను బిగించడానికి ఇంటింటికీ వస్తున్నారని వారిని ఇళ్ల యజమానులు అడ్డుకోవాలని అన్నారు. తమకు సమాచారం ఇస్తే మేము వచ్చి మీకు అండగా నిలబడతామని, ఐక్యంగా వారిని ఎదుర్కొం దామని ఆమె ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పులిపాటి రామారావు, దామర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నరసరావుపేట అడిషనల్ ఏపిపిగా గుండాల సురేష్ బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి)గా గుండాల సురేష్‌బాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నరసరావుపేట న్యాయస్థాన,బార్ అసోసియేషన్ భవనం వద్ద గుండాల సురేష్ బాబును బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందించారు. బాదుగున్నల మాట్లాడుతూ ఎందరో పేదలకు పక్షాన నిలిచి కేసులు వాదించడం, ఉచితంగా న్యాయ సలహాలు. పేదల పక్షాన సేవలందించిన నేపథ్యంలో ఏపిపిగా నియమితులయ్యారన్నారు. సురేష్‌బాబు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బాలాజీ, రొంపిచర్ల మం డల అధ్యక్షులు గాలి సాంబశివరావు, యువజన అధ్యక్షులు సుతా రం విశ్వేశ్వరరావు, యువజన నాయకులు బోస్‌బాబు, శివరాత్రి గోపి, చల్లా శ్రీనుబాబు పాల్గొన్నారు.

నాన్ మస్టర్‌రోల్స్ వేతనాల పెంపునకు కలెక్టర్ ఆమోదం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో నాన్ మస్టర్ రోల్ విధానంలో పని చేసే కార్మికుల వేతనాల పెంపుదలకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆమోదం తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నాన్ మస్టర్ రోల్ వేతనాల స్థిరీకరణ సమావేశం నిర్వహించారు. అత్యంత నైపుణ్యం కలిగిన కార్మికుల వేతనం రోజుకు రూ.864 నుంచి రూ.899 కి పెంచారు. నైపుణ్యం కలిగిన కార్మికుల వేతనం రూ 855, పాక్షిక నైపుణ్య కార్మికుల వేతనం రూ.742, నైపుణ్యం లేని కార్మికుల వేతనం రూ.619గా నిర్ధారించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు తాత్కాలిక అవసరాల కోసం రోజువారీ ప్రాతిపదికన పని చేసే నాన్‌మస్టర్ రోల్ కార్మికులకు నూతనంగా నిర్ధారించిన వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, సీపీఓ జి.శ్రీనివాస్, ఆర్అండ్‌బి ఎస్ఈ రాజా నాయక్, డీఈవో చంద్రకళ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎస్ఈ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

9న చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మసూద్ శిలార్, కార్మికులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల పునరుద్ధరణ కోసం ఈనెల 9వ తేదీ జరగనున్న సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మసూద్‌శిలార్ బుధవారం పిలుపునిచ్చారు. స్థానిక కళామందిర్ సెంటర్లో భవన నిర్మాణ కార్మిక సంఘం సమ్మె కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల హక్కులను హరిస్తూ తీసుకువచ్చిన లేబర్ కోడ్‌ల వల్ల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రద్దయ్యే ప్రమాదం ఉందని ప్రస్తుతం అన్ని రా ష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ బోర్డు కూడా రద్దు అవుతాయన్నారు. ప్రస్తుతం రూ.10 లక్షల పైబడి యజమాని నుంచి సెస్ వసూలు చేస్తుంటే దాన్ని రూ. 50 లక్షలకు పెంచుతూ ఆ వ్యయాన్ని ఇంటి యజమాని ధ్రువీకరించాలనే షరతులతో సంక్షేమ బోర్డును అటకెక్కించే విధంగా ఈ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలన్నీ నిలుపుదల చేస్తూ తీసుకువచ్చిన మెమో నెంబర్ 1214 రద్దు చేస్తామని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా రద్దు చేయకపోవడం దుర్మార్గమన్నారు. సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకుగురవుతున్నారన్నారు. సిఐటియు మండల కన్వీనర్ పేరు బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాడి సాధిం చుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని, సమ్మెకు వెళ్లే హక్కులన్నీ రద్దయి పోతాయన్నారు. కార్యక్రమంలో కె.వెంక టేశ్వర్లు, కే. కళ్యాణ్ వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

కొండపై తొలిఏకాదశి ఏర్పాట్లు : చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

తొలిఏకాదశి పర్వదిన సందర్భంగా వినుకొండ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద గతంలో ఎన్నడూలేని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నామన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా కొండపైన జరుగుతున్న అభివృద్ధి పనులను ఆంజనేయులు పర్యవేక్షించారు. మీడియాతో మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం వసతులు ఏర్పాటు చేయాలని దేవాదాయ, మున్సిపల్, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. ఇటీవల వర్షాలకు బాగా దెబ్బతిన్న కొండఘాట్ రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేయిస్తున్నట్లు తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. భద్రతా కోణంలో అవసరమైన అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాను కొండ శివప్రసాద్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు,కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కొండపై ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, సన్మానసభ

డాక్టర్లను సన్మానిస్తున్న ఐఎంఏ సభ్యులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పిడుగురాళ్ల బ్రాంచ్ డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ అధ్యక్షతన డాక్టర్స్ డేఅవార్డ్స్, సన్మాన సభ 2025 ను పట్టణంలోని భవనాసి కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ మోటూరి శుభ సాయంత్రం చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పల్నాటి ప్రజలకు చేస్తున్న విశిష్ట వైద్యసేవలకు గుర్తింపుగా సీనియర్ వైద్యులకు డాక్టర్ అఫ్ డిస్టింక్షన్ అవార్డు 2025 సంవత్సరానికి డాక్టర్స్‌ను ఎంపిక చేసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ భరత్ కుమారు, పిడుగురాళ్ల బ్రాంచి లోగోని ఆవిష్కరింపచేశారు. అనంతరం డాక్టర్ బి. సి. రోయ్ ని గుర్తు చేసుకుని అయన చిత్రపటానికి పుష్పమాలతో అలంకరించారు. డాక్టర్ అఫ్ డిస్టింక్షన్ అవార్డు 2025ను కారం పూడిలోని శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్ డాక్టర్‌నాయుడు వసంతరావు, పిడుగురాళ్లలోని చిగురుపాటి హాస్పిటల్ డాక్టర్ సి.సి. సుబ్బారావు, నీరజ నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ డాక్టర్ బాదాం శివారెడ్డి, విజయనర్సింగ్ హెూమ్ డాక్టర్ కె.వి. సుబ్బారావు, రామకృష్ణ నేత్రలయం డాక్టర్ అలసాంబశివరావు అందజేశారు. సభను విజయవంతం చేసిన అందరికీ అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ ధన్యవాదములు తెలియ చేశారు.

కత్తి యుద్ధం పోటీలకు జంగా హుథ్వి వినయ్‌ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

హుథ్వి వినయ్‌ను సత్కరిస్తున్న కోచ్ అశోక్ బాబు, తదితరులు

జాతీయ స్థాయి ఫెన్సింగ్ (కత్తి యుద్ధం) పోటీలకు విద్యార్థి జంగా హుథ్వి వినయ్ అండర్ - 12 శభర్ ఈవెంట్‌లో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారని కేరళ మోడల్ డైరెక్టర్ గెల్లి గాలిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా తమ స్కూల్‌లో అభినందన సభ ఏర్పాటు చేసి హుథ్వి వినయ్‌ను అభినందించారు. గాలిరెడ్డి మాట్లాడుతూ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జూన్ 29 న జరిగిన 6వ రాష్ట్ర స్థాయి అండర్ 10, 12 కేటగిరిలలో జరిగిన ఫెన్సింగ్ పోటీలో ప్రతిభ చాటి బ్రాంజ్ మెడల్ సాధించాడన్నారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పాల్గొని పల్నాడు జిల్లాకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. హుథ్వి వినయ్‌ను మండల విద్యా వనరుల అధికారి డి.బ్రహ్మేశ్వరరావు, కేరళ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న కోనేరు లక్ష్మయ్య, ఇతరులు

ఏఎంరెడ్డి కళాశాలలో ఫైనల్ ఫీస్టా - 2025

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో బుధవారం ఫైనల్ ఫీస్టా - 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీ ప్రోఛాన్సలర్ ప్రొఫెసర్ కెఎస్. జగన్నాధరావు హాజరై, మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ పరిశోధన పట్ల అంకితభావంతో పని చేయాలన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అంకితభావం అలవరచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్ భూషణ్ రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. మల్లికార్జున్, డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. కష్ణారెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న కార్మికులు

వినూత్న రీతిలో కార్మికుల నిరసన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరికీ షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొమ్మ రాశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు చంద్రకళ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు మేడి సత్యవతి, జల్ది రమేషు, చిలకా సునీత, చిరంజీవి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలని మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కాజా గ్రామ సచివాలయం వద్ద బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులుఎస్ ఎస్.చెంగయ్య మాట్లాడారు. తొలుత కాజా గ్రామంలోని సుందరయ్య భవిన్‌తో సిహెచ్.స్వామి అధ్యక్షతన మున్సిపల్ వర్కర్స్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చెంగయ్య మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేసిన పారిశుధ్య కార్మికులు వారి సేవలను గుర్తించి వారికి పూలదండలు వేసి కాళ్లు కడిగి వారి మీద పూలు చల్లిన అధికార నాయకులు ఈరోజు అనేక పోరాటాలు ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ రూపంలో తీసుకొచ్చి కార్మిక హక్కులను హరిస్తున్నా రన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ వర్కర్స్‌గా తీసుకోవాలని పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో చేయడం జరిగిందనీ, గత ప్రభుత్వ కాలంలో 17 రోజులు సమ్మె చేసి కొన్ని డిమాండ్లు సాధించుకోవడం జరిగిందని, సాధించుకున్న డిమాండ్లను చేసుకున్న ఒప్పందాలు 36జీవో నెంబర్ ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాల పెంపు జీవో నెంబర్ 26 ప్రకారం మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి కానీ కూటమి ప్రభుత్వం అమలు చేయటం లేదన్నారు. మేము అధికారానికి వస్తే చేసుకున్న ఒప్పందాలను అమలు చేస్తామని వాగ్దానాలు చేసిన నాయకులు నేడు అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతున్నారనీ అలాగే పారిశుధ్య కార్మికులకు ఆదివారం పండగలు పబ్లిక్ హాలిడే సందర్భంగా సెలవులు ఇవ్వాలని, బదిలీ కార్మికులందరికీ 21000 జీతం ఇవ్వాలనీ, గత ఆరు నెలలుగా పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ నూతన కమిటీకి అధ్యక్ష కార్యదర్శులుగా మేడా రమణమ్మ చీమలదండు స్వామి లను, సభ్యులుగా కాజా శివ కుమారి, కాజా వెంకటేశ్వరరావు, దేవరకొండ ఈశ్వరమ్మ, వక్క సాంబశివ రావు, డి. శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి దుర్గ, కంతేటి అక్కయ్య, తోకల వీరమ్మ, బుల్లా క్రాంతి కుమార్ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం గ్రామ సచివా లయం వద్ద ధర్నా నిర్వహించి సచివాలయ అధికారులకు మెమొరాండం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చీమలదండు పార్వతి, వుద్దంటి దుర్గారావు ప్రజాసంఘాల నాయకులు అప్పారావు, సత్యమారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శివారెడ్డి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మూడో రోజుకు చేరిన ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరసన బుధవారం నాటికి మూడో రోజు చేరింది. మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, పట్టణ అధ్యక్షులు వై కమలాకర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, టి.కేదార్నాథ్, ఎన్.ప్రకాష్, కె.దుర్గారావు, పి.రాము తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్ళపై నిలబడి నిరసన తెలియజేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

తెనాలి, మంగళగిరిలలో కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఈనెల 9న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో శ్రామికులు పాల్గొనాలని సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక చెంచుపేట డిపో వద్ద ఎపి బేవరేజెస్ ముఠా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడారు. తెలంగాణ పాశమైలారం ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం కారణంగా 40 మందికి పైగా కార్మికులు మృతిచెందడం బాధాకరమన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా కార్మికులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల ప్రభుత్వాలు అశ్రద్ధ వహించటం అన్యాయమన్నారు. కార్మికశాఖ వార్షిక తనిఖీలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం కారణంగానే ప్రమాదం సంభవించిందని అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఎ.ఎస్ .మల్లికార్జున రావు, వి.వెంకటరావు, చిన్న గోపాలరావు, శ్రీను, రవిబాబు, సుబ్బారావు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మంగళగిరి పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్లోని మందడం ఆటో స్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జరుగుతున్న సమ్మెలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందడం ఆటో స్టాండ్ యూనియన్ గౌరవాధ్యక్షులు పులి జోసెఫ్, అధ్యక్షులు సిహెచ్. సుదర్శన్‌రావు, జి.సాంబయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు కె.శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కె.ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ డి.ఎస్ రాజు నాయుడు అన్నారు. మంగళవారం రాత్రి పట్నంలో గల వైష్ణవి కళ్యాణ మండపంలో ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రజా ఆరోగ్య వేదిక కన్వీనర్ వివి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వంద పడకల సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ప్రజా వైద్యులను సత్కరించడం జరిగింది. రాజు నాయుడు మాట్లాడుతూ ఒక వ్యక్తి సమాజంలో ఉండి ప్రజాహిత కార్యక్రమాలు ఏ విధంగా చేయవచ్చునో తెలియజేసిన వ్యక్తి ప్రముఖ పిల్లల వైద్య నిపు ణులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్ అని అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ఏ రంగంలోనైనా చేయవచ్చునని అన్నారు. పిల్లలకు చిన్నప్పటినుండే ఆరోగ్యంపై అవగాహన కలిగించాలని తల్లిదండ్రులను కోరారు. రోగులకు సేవ చేసే విధానంలో వారితో వైద్యులు వ్యవహరించే తీరును బట్టి రోగం నయమవుతుందని అన్నారు. డాక్టర్ బి.సి.రావు జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం జాతీయ జులై 1వ తేదీన డాక్టర్ డే గా ప్రకటించడం మంచి శుభ పరిణామం అన్నారు. హిందూ కాలేజీ విద్యాసంస్థల సెక్రటరీ కె.కుటుంబరావు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడానికి ఏ రంగమైన చేయవచ్చునని అన్నారు. ఇంజనీరింగ్ రంగంలో ఉండి అనేక సేవలు చేయడం జరిగిందని అన్నారు. రాజకీయ రంగంలో ఉన్న సేవ చేయవచ్చునని అన్నారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త నన్నపనేని నాగేశ్వరావు, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సిహెచ్. వెంకట్రావు, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులు గంజి చిరంజీవి, చిన్ని తిరుపతయ్య, కంచర్ల కాశయ్య, వి.వెంకటేశ్వరరావు, వి.వాణి, డి.నాగమణి, ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ కమిటీ కార్యదర్శి ఎ.జయరాజు, నాయకులు జె.వి.రాఘవులు, బాలకృష్ణ, జి.గోవర్ధన్ రావు, ఎం.బాలాజీ, ఎస్.ఎస్.చెంగయ్య, ఎం.భాగ్యరాజు, ఎం.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్స్ డే వేడుకల్లో ప్రసంగిస్తున్న డాక్టర్ డి ఎస్ నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ప్రజారోగ్య నాయకులు

మూడో వార్డులో స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే అడ్డుకోండి..

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక మూడవ వార్డు, రత్నాల చెరువులో బుధవారం ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే అడ్డుకోవాలని, ఇంటి పన్ను పెంచటానికి కొలతలు వేయడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి స్మార్ట్ మీటర్ల వలన జరిగే అనర్ధాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం 15వేల కోట్ల రూపాయలు విద్యుత్ వినియోగదారులపై భారాలు వేయడం జరిగిందని విమర్శించారు. ఆదానికి ఆదాయం పెట్టడానికి స్మార్ట్ మీటర్లు బిగించడానికి వారి వేజెంట్లు వస్తున్నారని అడ్డుకోకపోతే బారాలు పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు ఎం.శివచంద్రరావు, ఎస్.గణేష్, ఎం.నాగేశ్వరావు, ఎం.సుబ్రహ్మణ్యం, జె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలకు భారం కానున్న విద్యుత్ స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకి ంచాలని సిపిఎం న గర కమిటీ సభ్యులు జి.రమణ పిలు పునిచ్చారు. బుధవారం సిపిఎం కార్యకర్తలు నగరాలులో స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని కోరుతూ ఇంటింటికీ కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రానున్న కాలంలో స్మార్ట్ మీటర్లు ప్రజలపై పెను భారాలు మోపనున్నాయని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండగా సార్ట్‌మీటర్లు రద్దు చేస్తామని హామీ ఇచ్చిన టిడిపి అధికారంలోకి వచ్చాక వాటినే కొనసాగిస్తుందన్నారు స్మార్ట్ మీటర్లు ప్రీపెయిడ్ మీటర్లు బిగిస్తే సెల్‌ఫోన్ రీచార్జి మాదిరిగా ముందుగానే రీచార్జి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రీచార్జ్ డబ్బులు అయిపోతే సరఫరా ఆగిపోతుందన్నారు. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.15వేలు కూడా వినియోగదారుల నుండే వసూలు చేస్తారన్నారు. కావున రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకరించాలని కోరారు.

కరపత్రాలు పంచుతున్న రమణ

సమ్మె నోటీసు అందజేసిన ముఠా కార్మికులు

ప్రజాశక్తి - దుగ్గిరాల : కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెలో తాము కూడా పాల్గొంటున్నట్లు స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డు ముఠా కార్మికులు కార్యదర్శి జె.బి.సుబ్బారావుకు బుధవారం సమ్మె నోటీసులు అంద జేశారు. ప్రభుత్వం యార్డులో జిఎస్‌టి, ఈనామ్ విధానాన్ని అమలు చేస్తూ ముఠా కార్మికులకు పనులు లేకుండా చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముఠామేస్త్రి ఎం.నాగేశ్వరావు జెట్టి బాలరాజు ఏడుకొండలు సాంబశివరావు అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి: కార్పొరేట్ శక్తుల గుప్పెట్లో నరేంద్ర మోడీ సర్కార్ పయనిస్తుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య విమర్శించారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం పట్టణ కౌన్సిల్ సమావేశం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎ.ప్రభాకర్, సిపిఐ నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, గండికోట దుర్గారావు, ఆకురాతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు

ఈపూరు ఎంపీడీవోగా వి శ్రీనివాసరావు బాధ్యతలు

ప్రజాశక్తి- ఈపూరు

ఈపూరు ఎఫ్ఎసి ఎంపీడీవోగా వి.శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నకరికల్లు మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పని చేస్తూ బదిలీపై ఈపూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపడతానన్నారు.

ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

విప్పర్లలో సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామ ఎస్టీ కాలనీలో బుధవారం టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శిలు పల్లెలనాగిరెడ్డి, గాడి పర్తి సురేష్, టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులుకూరి జగ్గయ్య, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ పులిమి వెంకటరామిరెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, తెలుగుయువత నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, కాశయ్య నాయకులు వడ్లమూడి వెంకట కిషోర్, కొలికొండకొండలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

6న సూర్య బలిజ సర్వసభ్యసమావేశం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సూర్య బలిజ సంక్షేమ సంఘం సర్వసభ్యసమావేశం ఈనెల 6వ తేదీన సత్తెనపల్లి పట్టణంలోని కమిటి హాలులో నిర్వహిస్తున్నట్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటూరు తులసిరామ్, కార్యదర్శి బెజవాడ విఘ్నేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సంఘ సభ్యులు తప్పని సరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ళ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని చిట్టాపురం, పొనుగోటి వారిపాలెం, గోపువారిపాలెం, ముప్పాళ్ళ, ఇనిమెళ్ళ గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ ఏఈ ఎస్ గాంధీబాబు ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ వినియోగదారులు సహక రించాలని ఆయన కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమా వేశ మందిరంలో బుధవారం ఉదయం 10.3గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు. అందరు తప్పనిసరిగా హాజరు కావలసినదిగా కోరారు.

ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు

వెల్దుర్తిలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

పెదకూరపాడులో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి - వెల్దుర్తి

కూటమి ప్రభుత్వ అందిస్తున్న సుపరిపాలనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామ రక్ష అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని శిరిగిరిపాడు నుంచి సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ వీరాంజనేయులు స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో, మాచర్ల నియోజక వర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షే మమే ధ్యేయంగా లక్షల కోట్లు ఖర్చు చేసి సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, పంగులూరి అంజయ్య, కళ్లెం రామాంజనేయరెడ్డి, వజ్రం నాయక్, సాతు లూరి కుమార్, గుండాలశ్రీనివాస్‌యాదవ్, మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పెదకూరపాడు

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రభుత్వ పథకాలు అందుతున్నా అని అడిగారు. అసంపూర్తిగా రోడ్డు ఉందని దాన్ని పూర్తి చేయాలని సాయిబాబా గుడి ప్రాంతప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కొత్త పెన్షన్ ఇవ్వాలని ఎమ్మెల్యేను ప్రజలు అడిగారు. ప్రజలు తెలిపిన వివరాలను ఎమ్మెల్యే మైటిడిపి యాప్‌లో నమోదు చేశారు. ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్లలో మరింతగా నిధులు సేకరించి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఉన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కన్నాలక్ష్మీనారాయణ

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రజలకు వివరించారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ 11వ వార్డు లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేకన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించామని తెలిపారు.

ఇంటింటికి వెళ్లి వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని మై టిడిపి యాప్‌లో నమోదు చేసిన ఎమ్మెల్యే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో సత్తెనపల్లి అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తామని చెప్పారు. ముందుగా సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్వలి కార్యదర్శి జాన్‌బాబ మార్కెట్ యార్డ్ చైర్మన్ శోభారాణి టిడిపి నాయకులు యెలినేడి రామస్వామి దరువూరి నాగేశ్వరరావు కోమటినేని శ్రీనివాసరావు ఆర్డిఓ జి రమణ కాంత్ రెడ్డి తహశీల్దారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు

దేశవ్యాప్తంగా ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు కోరారు. హైకోర్టు పారిశుధ్య కార్మికుల విస్తృత స్థాయి సమావేశం హైకోర్టు సమీపంలో బుధవారం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి భాగ్యరాజు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం వల్ల కోట్లాదిమంది కార్మికులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి రాబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని చేపట్టే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని సిరిపురం గ్రామ పంచాయతీ సచివాలయ సెక్రటరీ సిఐటియు వినతిపత్రం బుధవారం ఇచ్చారు. ఈనెల 9వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మెను పంచాయతీ కార్మికులందరూ పాల్గొనేలా సమ్మె నోటీసును ఇచ్చారు. మేడికొండూరు సిఐటియు మండల కన్వీనరు బోట్ల రామకృష్ణ మాట్లాడుతూ సమ్మెను పురస్కరించుకొని మండల ర్యాలిలో కార్మికులు, స్కీమ్ వర్కస్, కౌలు రైతులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలురైతు నాయకులు దుర్గం ఆంజనేయులు, పంచాయితి వర్కస్ గ్రామ ఆద్యక్షుడు జి నాగేశ్వరరావు, మస్తాన్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు, వారాంతపు సెలవులివ్వాలి

ప్రజాశ క్తి- తాడేపల్లి

తాడేపల్లి మున్సిపాలిటీలో గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వాటర్ వర్క్స్ ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, చట్టప్రకారం వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు ఇవ్వాలని బుధ వారం తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు రెండవ రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు నాయ కులు వేముల దుర్గారావు మాట్లాడుతూ తాడేపల్లిలోని ఇంజనీరింగ్ కార్మికుల పట్ల సంబంధిత అధికారులు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అగ్రహ వ్యక్తం చేశారు. నెలకు 30 రోజులు పని చేయిం చుకుంటున్నారు అని విమర్శించారు. సెలవులు ఇవ్వక పోవడం చట్ట విరుద్ధమని దుర్గారావు అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిష్కరించకపోతే, నాలుగో తారీఖు తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కనీస వేతనాలు కూడా అమలు చేయ కుండా ఇంజనీరింగ్ కార్మికులతో చాకిరి చేస్తున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో ఇంజనీర్ కార్మికులు పాల్గొన్నారు.

వర్సిటీలో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మంగళవారం విజిలెన్స్ అధికారులు పలు విభాగాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరీక్ష భవన్‌లో పీజీ విభాగ సిబ్బందిని ప్రశ్నించారు. బిఈడి ప్రయోగ పరీక్షల నిర్వహణ తీరు గురించి, ఎగ్జామినర్ల నియామకాల గురించి అడిగి తెలుసుకున్నారు. బీఈడీ పరీక్షలకు సంబంధించిన కొన్ని దస్త్రాలను సిబ్బంది చూపించినట్లు సమాచారం. పరీక్షల నిర్వహణలో పలు విమర్శలు వస్తున్న తరుణంలో విజిలెన్స్ విచారణ మరింత చర్చనీయాంశమైంది. ఇంజనీరింగ్ విభాగంలోనూ విజిలెన్స్ తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. ఒకవైపు విచారణ చేస్తుండగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు ఉద్యోగులు వర్సిటీ నుండి బయటకు వెళ్లిపోయినట్లు సహచర సిబ్బంది బహిరంగంగా వ్యాఖ్యానించడం మరింత చర్చకు దారి తీసింది. బుధవారం వర్సిటీలో బుధవారం జరిగిన విజిలెన్స్ విచారణ ఉలికిపాటుకు గురి చేసింది.

వంతెనకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

వంతెనకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెదకూరపాడు

డైరీ పాలకేంద్రం వద్ద రూ.40లక్షలతో నిర్మిస్తున్న నూతన వంతెన నిర్మాణానికి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. బుధవారం పెదకూరపాడు మండల టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే శిథిలావస్థకు చేరిన వంతెనను నూతనంగా నిర్మించడానికి నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు. పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి రమేష్, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, అధికారులు పాల్గొన్నారు.

పెదకూరపాడు నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడిగా రాజశేఖర్ బాబు

ప్రజాశక్తి - క్రోసూరు

బహుజన సమాజ్ పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా, పల్నాడు జిల్లా కార్యదర్శిగా జి రాజశేఖర్ బాబును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఈ పదవిలో నియమించినందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతంకుమార్‌కి, రాష్ట్ర కమిటీ వారికి, పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావుకి, జిల్లా కమిటీ వారికి జై భీమ్‌తో కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. 2007 నుండి ఇప్పటి వరకు పెదకూరపాడు నియోజకవర్గ బీఎస్పీ కార్యాలయం పెట్టి పార్టీ కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు పని చేస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలి పారు. ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు.

ట్యాబులు పంపిణీ చేస్తున్న అఖిల

అర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఆర్పిలకు బుధవారం పట్టణంలోని శ్రీశ్రీ కమ్యూనిటీ హాల్‌లో పల్నాడు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు షేక్. అఖిల చేతుల మీదగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆదేశాల మేరకు, మెప్మా ఆన్లైన్ సేవలు సులభతరం చేసేందుకు ఆర్పిలకు ప్రభుత్వం ట్యాబ్‌లు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టు టౌన్ సమైక్య సెక్రటరీ అంకమ్మ, ట్రెజరరీ మల్లేశ్వరి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు పట్టణంలో మోహర్రం పండుగ వేడుకలు మతసామరస్యానికి ప్రతీక అయిన హాజరత్ మొహమ్మద్ (స) వారి మనుమలు హాజరత్ ఇమామే హసన్ హాజరత్ ఇమామే హుస్సేన్ వారి త్యాగాలను స్మరిస్తూ వారి జ్ఞాపకార్థం జరుగుతున్న మోహర్రం పండుగ వేడుకలలో భాగంగా ఈ రోజు ఏడవ రోజు పురస్కరించుకుని పీర్ల చవిడిలో హాజరత్ అలీ జెండా ఆవిష్కరించినట్లు తెలిపారు. మొల్లా ముజావర్ల కమిటీ మొల్లా కరీమ్ తెలిపారు.కార్యక్రమంలో మొల్లా ముజావర్ల కమిటీ మొల్లా కరీమ్, మొల్లా హైదర్, మొల్లా గబ్బర్ బాషా, మొల్లా సంధాని,మొల్లా నజీర్, షేక్ , ఖాదర్, మొల్లా అల్లాబక్షి, మొల్లా నజుముద్దీన్, మొల్లా ఖాలీల్ బాషా, మొల్లా బాజి, షేక్ గౌస్, మొల్లా రహంతుల్లా, మొల్లా ఆర్షద్, మొల్లా జలీల్, మొల్లా ఇమ్రాన్, మొల్లా జైనులాబద్దీన్ పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే : రైతు సంఘం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు:

రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రత్తిపాడు మండల కేంద్రం వైఎస్సార్ కాలనీలో ఆత్మహత్య చేసుకున్న చల్లగిరి నాగరాజు కుటుంబాన్ని రైతు సంఘం బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ కౌలు రైతు నాగరాజు గత నెల 25న అప్పుల బాధతో పురుగుమందు తాగారని, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 29వ తేదీన మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు వివాహితులైన ఆడపిల్లలు ఉన్నారు. నాలుగేళ్లుగా నాలుగు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని పత్తి, మిర్చి, పొగాకు పంటలు సాగు చేస్తున్నారని, పంటలు సరిగ్గా పండక పోవడం, పండిన పంటకు

కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న రైతు సంఘం నాయకులు

గిట్టుబాటు ధరల లేకపోవడం, కౌలు రైతు కార్డు లేనందున, బ్యాంకు సాగు రుణం ఇవ్వకపోవడం వలన, ప్రైవేటు సంస్థల వద్ద నూటికి 3 నుంచి 5 రూపాయలు వడ్డీతో అప్పులు చేసి, తిరిగి చెల్లించాలన్న వారి ఒత్తిడితో ఆత్మహత్యకు పాల్పడ్డారని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. పురుగు మందు తాగిన అనంతరం మొదట ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుకెళ్లారు. అక్కడ రెండు లక్షల రూపాయలు చికిత్సకు ఖర్చు అయిందని తెలిపారు. వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియో తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేద కౌలు రైతు కుటుంబం కాబట్టి ఒక ఎకరం ప్రభుత్వ భూమి ఇచ్చి ఆదుకోవాలని కోరారు. బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేసి, తిరిగి రుణం అందించాలని కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిర్చి, పొగాకు సాగు చేసిన రైతులు 10 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి సబ్సిడీలు కల్పించి, బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని కోరారు. అప్పుల సమస్యకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని, హక్కుల కోసం పోరాడాలని రైతులకు పిలుపునిచ్చారు. పరామర్శించిన వారిలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకట శివరావు, నాయకులు కె ఆదినారాయణ, నల్లమోతు రాజేంద్ర ఉన్నారు.

మాట్లాడుతున్న దర్శకులు దిలీప్ రాజా

మా-ఏపిలో సభ్యత్వ రుసుం రద్దు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మూవి ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ 24 విభాగాల (మా- ఏపి) యూనియన్ లో సభ్యులుగా చేరడానికి ఎలాంటి సభ్యత్వ రుసుము చెల్లించాల్సిన అవసరంలేదని మా-ఏపి వ్యవస్థాపకులు దిలీప్ రాజా తెలిపారు. స్థానిక మా-ఏపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సినీపరిశ్రమలో 24 విభాగాల్లో పనిచేస్తున్న నటీ నటులు, సాంకేతిక నిపుణులు మా-ఏపిలో సభ్యత్వం పొందవచ్చుని ఆయన పేర్కొన్నారు. దళారుల ప్రమేయం లేకుండా తెనాలి పట్టణంలో నెలకొల్పిన మా ఏపి ప్రధాన కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని ఆయన సూచించారు. మా ఏపీ ద్వారా సభ్యత్వం పొందితే సినిమాల్లో ఛాన్సులు కల్పిస్తామని ఎటువంటి భరోసా మా ఏపి ఇవ్వదని దిలీప్ రాజా స్పష్టం చేశారు. ప్రతిభ ప్రాతిపదికనే అవకాశాలు వస్తాయన్నారు. గతంలో. రూ. 2 వేలున్న సభ్యత్వ రుసుమును నేటినుండి రద్దుచేస్తున్నట్లుగా ఆయన ప్రకటించారు. తాజాగా ఆగస్టులో సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తుందని ఇందులో ప్రొడక్షన్ బాయ్ నుండి దర్శకుడు వరకు ఎవరైనా ఎన్నికల్లో పోటీచేయవచ్చని దిలీప్ రాజా చెప్పారు. 24 విభాగాల సాంకేతిక నిపుణులు ఎన్నికల్లో పోటీకి అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆధార్ కార్డు, మూడు పాస్ పోర్టు ఫొటోలు జతపరుస్తూ ఆయా రంగాల్లో వారికున్న అనుభవాన్ని నమోదు చేసి జూలై 31లోగా మా ఏపి, తెనాలి కార్యాలయాన్ని సంప్రదించా లన్నారు. నటులు మిలటరీ ప్రసాద్, బాలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు

మాట్లాడుతున్న గింజుపల్లి శివరామ్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

కూటమి ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద పొగాకు కొనడానికి ఎంఎల్ఏ బాధ్యత తీసుకున్నారని, రైతులకు ఇబ్బంది లేకుండా చూడటం కోసం మూడు ప్రాంతాలలో గూడెంలను కూడా పరిశీలించారని తెలిపారు. గత ఏడాది కంటే ఎక్కువగా రైతులు పొగాకు పండించారన్నారు. ప్రభుత్వం కూడా రైతుల వద్ద కొనుగోలు చేయడానికి ఎవరైతే పొగాకు వేశారో వారి పేర్లు నమోదు చేసుకొని వారికి స్లిప్‌లు ఇచ్చినట్లు తెలిపారు. రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని రామాంజనేయులు బాధ్యత తీసుకున్నారని చెప్పారు. వివిధ మండలాల్లో ప్రయివేటు గోడౌన్‌లను పరిశీలించారని తెలిపారు. విలేకరుల సమావేశంలో చిన్నం శ్రీకాంత్, పమిడి అంజయ్య, చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఆలపాటి పాండు, వేలివెల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు విలువైనవి

ప్రజాశక్తి - చేబ్రోలు

బదిలీ అయిన నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను తోటి సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అభినందన సమావేశం ఏర్పాటు చేశారు.. ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు అధ్యక్షతవహించారు. ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా హిందీ టీచర్ టి.స్వర్ణ గౌరీ, తెలుగు టీచర్ ఎన్.సరోజినీ, ఇంగ్లీష్ టీచర్ ఈ.మాధవి లత, లెక్కలు మాస్టర్ ఎ. శ్రీనివాసరావు, ఫిజికల్ సైన్స్ టీచర్ కె.అరుణ్ కుమారి వ్యాయామ ఉపాధ్యాయులు బత్తుల వెంకటేశ్వరరావు బుజ్జి మాస్టర్ అంకితభావంతో కష్టపడి పనిచేసి సేవలు అందించారని కొనియాడారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో జిల్లా స్థాయిలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుటకు కృషి చేసిన సైన్స్ టీచర్ ఎన్ అరుణ్.కుమారీ సేవలను విద్యార్థులు ఎస్.కె.నజ్మా కొనియాడారు. లెక్కల మాస్టారు ఎ.శ్రీనివాసరావు విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ సాధించడానికి కృషి చేశారని ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు వారి సేవలను కొనియాడారు. క్రీడల్లో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి విద్యార్థులు ఎన్నికవుటకు కఅషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు బత్తుల వెంకటేశ్వరరావు జిల్లాలో స్పోర్ట్స్ ఎక్స్‌లెంట్ అవార్డులో ప్రథమ స్థానం సాధించడానికి జాతీయ స్థాయిలో 20 మంది విద్యార్థులు సాఫ్ట్ వాల్ ఆడడానికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను బుజ్జి మాస్టర్‌నీ కానియాడారు. అనంతరం ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు జె.విశ్వేశ్వరరావు సిహెచ్.నాగేశ్వరరావు బి.కోటిపద్మ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మంగళగిరి రోటరీ క్లబ్‌కు అవార్డుల పంట

ప్రజాశక్తి - మంగళగిరి

హైదారాబాద్‌లో ఆదివారం రాత్రి జరిగిన రోటరీ జిల్లా 3150 అవార్డ్స్ నైట్ 'ఎక్స్‌ట్రా మైలర్స్' కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి 25 అవార్డులను కైవసం చేసుకుంది. బుధవారం మంగళగిరి పట్టణంలోని రోటరీ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి 2024-25 సంవత్సరపు అధ్యక్ష కార్యదర్శులు గాజుల శ్రీనివాసరావు మరియు అందె మురళీ మోహనరావు, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి గెలుచుకున్న అవార్డులను ప్రదర్శించి వివరాలు తెలియచేసారు. రోటరీ యాక్షన్ ప్లాన్ చాంపియన్‌తో సహా పలు విభాగాలలో ప్రతిష్టాత్మక గోల్డ్ అవార్డులు, పలు అంశాలలో సిల్వర్ అవార్డులు మరియు ప్రశంసా పత్రాలు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కైవసం చేసుకుందనీ, క్లబ్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు రోటరీ జిల్లా 3150 ఆంధ్రా రీజియన్‌లో ఉత్తమ ప్రెసిడెంట్‌గోల్డ్ అవార్డు, క్లబ్ సెక్రెటరీ అందె మురళి మోహన రావు రోటరీ జిల్లా 3150 మొత్తంలో ఉత్తమ సెక్రెటరీ గోల్డ్ అవార్డు మరియు అనిల్ చక్రవర్తి ఔట్ స్టాండింగ్ డిస్ట్రిక్ట్ కొ ఛైర్మన్ అవార్డు పొందారని తెలిపారు. రోటరీ క్లబ్ మంగళగిరి నిర్వహించిన కృత్రిమ కాళ్ళ పంపిణీ ప్రొజెక్టు, పశు వైద్యశాల నవీకరణ ప్రొజెక్టు, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు నెలకొల్పటం వంటి ప్రతిష్టాత్మక ప్రొజెక్టులకు ప్రత్యేక ప్రశంసా పత్రాలు లభించాయని తెలియచేసారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, ప్రెసిడెంట్ ప్రగడ రాజశేఖర్, సెక్రెటరీ పరెపల్లి నిరంజన్ గుప్తా, డైరెక్టర్లు వడ్లమూడి శ్రీనివాసరావు, రావేల శ్రీనివాసరావు, కాపరౌతు సుందరయ్య, నూతలపాటి వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల పొందిన రోటరీ క్లబ్ ప్రతినిధులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : డీఈ బోరుగడ్డ అశోక్‌బాబు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్ ఉప కేంద్రాల్లో మరమ్మతుల కారణంగా గురువారం తెనాలి పట్టణంలో పలుచోట్ల విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సబ్ డివిజన్ తెనాలి డిఈఈ బోరుగడ్డ అశోక్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి పట్టణంలో చినరావూరు స్టేషన్ రోడ్, డొంక రోడ్డు, డిపో రోడ్డు, చినరావూరు, రామలింగేశ్వరపేట, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సుందరయ్య నగర్, గాంధీ చౌక్, ప్రకాశం రోడ్డు, నారాయణ స్వామి హాస్పిటల్ రోడ్డు, రజకచెరువు ప్రాంతాల్లో ఉదయం 08:00 నుంచి మధ్యాహ్నం 01:00 వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయాప్రాంతాల్లో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలిగిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

అవగాహన కల్పిస్తున్న కుంచనపల్లి అర్బన్ ప్రైమరీ సెంటర్ వైద్యులు

డెంగీ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

జాతీయ డెంగ్యూ మాసోత్సవంలో భాగంగా ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మంగళవారం ఉదయం డెంగ్యూ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నాగేంద్రబాబు మాట్లాడుతూ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీరు నిలవ లేకుండా పాత్రలపై మూతలు పెట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిలవ లేకుండా, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా డిపార్ట్మెంట్ అధికారి శంకరరావు, ఏఎన్ఎం సుమలత, ఆశాలు కోలాంటి శ్యామల, భారతి, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణారెడ్డి, ఫార్మసిస్ట్ శంకర్, డీఈవో వెంకటేశ్వరరావు, స్టాఫ్ నర్సులు స్వర్ణమంజు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బ్యాంక్ అధికారులు

పాఠశాలకు కుర్చీలు, బెంచీలు బహూకరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సౌజన్యంతో బ్యాంకు అధికారులు ఎంటిఎంసీ పరిధిలోని కుంచరపల్లి ఎంపీయుపి పాఠశాలకు మంగళవారం ఉదయం 9 కుర్చీలు, 8 బెంచీలను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లంకా నాగేశ్వరరావు ఫర్నిచర్ అందజేసిన బ్యాంక్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రీజినల్ హెడ్ ఈ వెంకటేశ్వరరావు, విజయవాడ రీజినల్ హెడ్ పి.సతీష్, కుంచనపల్లి బ్రాంచ్‌హెడ్ ఎ.నంద గోపాల్, విజయవాడ మార్కెటింగ్ మేనేజర్ యు.యం.గాంధీ, కొండా శ్రీనివాస్ రెడ్డి (అల్లం), పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిస్టర్ సంధ్యారాణికి గౌరవ డాక్టరేట్ అందజేస్తున్న నాయకులు

నాయకత్వం అధికారానికి కాదు సేవ, బాధ్యతకు ప్రతీక

ప్రజాశక్తి - పెదకాకాని

నాయకత్వం అనేది అధికారం చలాయించడానికి కాదని అది సేవకు ప్రతీక అని మంగళగిరి సిఐడి విభాగానికి చెందిన ఎస్పీ కె.చక్రవర్తి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో జరిగిన ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. విద్యార్థి నాయకత్వ బృందానికి బ్యాడ్జిలు, గుర్తింపులు అందజేశారు. గౌరవ అతిథిగా గుంటూరు జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ముందుగానే తమ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

సెయింట్ ఆన్స్‌లో ఆరోగ్య అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో విద్యార్థినులకు శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ టి.సంధ్య అధ్యక్షత వహించారు. తిరుపతి నుండి నర్సింగ్ కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్ మరియరోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు విద్యార్థులకు మెళకువలు తెలియజేశారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, విజ్ఞానాన్ని పెంచుకోవటానికే ఫోన్‌ను ఉపయోగించాలని సూచించారు. రోజువారీ ఆచరించాల్సిన కొన్ని పనులను తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆర్.షారూన్‌రోజ్, ఎస్.డి.స్వర్ణచరణిరామ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

5న చలపతిలో శ్యాప్ హ్యాక్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో ఈనెల 5న శ్యాప్ హ్యాక్ ఫెస్ట్ 2025 స్టేట్ హబ్ రౌండ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కళాశాలలో ఫెస్ట్ బ్రోచర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో ప్రతిభను వెలికితీసేందుకు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా మరింత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ తరహా హ్యాకథాన్‌లు యువతలో నూతన ఆవిష్కరణలకు దారితీస్తాయని, విద్యార్థులు చురుకుగా ఆలోచించే తత్వం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.బాలజీ, యు.నాగగోపిరాజు, జె.భార్గవ్, డాక్టర్ డి.తిరుపతి నాయుడు, కె.అరుణ, పి.వి.నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో ముగిసిన ఫార్మకో విజిలెన్సు వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ప్రొఫెసర్ చంద్రకళ

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో మూడ్రోజులపాటు నిర్వహించిన ఫార్మకోవిజిలెన్సు వర్క్ షాప్ బుధవారం ముగిసింది. ఈ వర్క్‌షాప్‌లో ఒంగోలు గవర్నమెంటు మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కె.చంద్రకళ పాల్గొని ఫార్మకో విజిలెన్స్, కాస్మటో విజిలెన్స్, న్యూట్రి విజిలెన్స్ అంశాల గురించి మాట్లాడారు. ఔషధాలు, కాస్మోటిక్స్, న్యూట్రా సుటికల్స్ మూలంగా వచ్చే దుష్ప్రభావాలను గుర్తించి, యాడ్‌వర్స్ డ్రగ్ రియాక్షన్ ఫారంలో వివరాలు ఎలా పొందుపరచాలి అనే అంశాల గురించి తెలియజేశారు. తర్వాత సెషన్‌లో డాక్టర్ కె.కష్ణకాంత్, డాక్టర్‌టి.వెంకటనరేష్, డాక్టర్ ముత్తు కుమార్, డాక్టర్ టి.గోకుల్,డాక్టర్ ఎస్.సుప్రియ, డాక్టర్ సురభి, డాక్టర్ శివ రామకృష్ణ మరియు డాక్టర్ అమిత్ రంజన్ వివిధ అంశాల గురించి వివరించారు.కార్యక్రమంలోచైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, ఫార్మ్.డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

మలినేని కాలేజి డైరెక్టర్‌గా కోమటి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

నూతన డైరెక్టర్‌ను అభినందిస్తున్న చైర్మన్, ప్రిన్సిపాల్ తదితరులు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్‌గా డాక్టర్ కోమటి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, డీన్లు డాక్టర్ పోపూరి రమేష్, ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ మలినేని సంస్థ విద్య, పరిశోధన, నూతన ఆవిష్కరణల రంగాల్లో ముందుకు సాగేందుకు డాక్టర్ కోమటి వెంకటేశ్వరరావు అనుభవం ఒక దిక్సూచిలా దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, సమావేశంలో డీన్లు, వివిధ విభాగాల అధిపతులు, సీనియర్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

దివీస్ లేబొరేటరీస్‌లో ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ ఔషధ సంస్థ దివీస్ లేబొరేటరీస్ కంపెనీ తమ కాలేజిలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 9 మంది విద్యార్థులు రూ.2.5 లక్షల వార్షిక ప్యాకేజితో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ కె.జగదీష్ తెలిపారు. తమ కళాశాలలో విద్యతోపాటు, ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో కంపెనీల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీని వాసరావు, అధ్యాపకులు అభినం దించారు.

వార్డు సచివాలయాల బదిలీలలు

నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించని వైనం

కమిషనర్ తీరుపై ఆరోపణలు

అన్ని మునిసిపాలిటీలలో ఉత్తర్వులు వెలువడినా తెనాలిలో ప్రతిష్టంభన

ప్రజాశక్తి తెనాలి

వార్డు సచివాలయాలలో సిబ్బంది బదిలీల నిబంధనలకు అధికారులు పాతర వేశారు. ప్రజా ప్రతినిధుల సిఫారసులకు, ఆమ్యామ్యా లకు ప్రాధాన్యతనిచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేమీ లేదని, అంతా పారదర్శకంగా జరిగిందని, ఉత్తర్వులు కూడా జారీ చేశామని అధికారులు చెప్తున్నా ఉత్తర్వులు బహిర్గతం కానీ వైనంపై ఉద్యోగులలో తీవ్ర ఆందోళన నెల కొంది. తెనాలి పురపాలక సంఘ పరిధిలో వార్డు సచివాలయాల సిబ్బంది బది'లీలలు' వివరాలు ఇలా ఉన్నాయి. పురపాలక సంఘ పరిధిలో 40 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డులకు సంబంధించి 47 సచివాలయాలు పనిచేస్తున్నాయి. సచివాలయాలలో పనిచేస్తున్న సిబ్బందికి గత నెల 28, 29 తేదీలలో గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. వాస్తవానికి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, వికలాంగులకు, భార్యాభర్తలకు ప్రాధాన్యత నివ్వాలి. గత నెల 28, 29 తేదీలలో కౌన్సిలింగ్ నిర్వహించి జూలై ఒకటో తేదీ నాటికి బదిలీ అయిన ప్రాంతంలో ఉద్యోగి చేరే విధంగా ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యం లో కౌన్సిలింగ్ ప్రక్రియలో ఒక్కో ఉద్యోగి నుంచి మూడు ఆప్షన్లను తీసుకున్నారు. అన్ని జిల్లాలలో ఒక్కో కేటగిరి సిబ్బందికి ఒక మున్సిపల్ కమిష నర్ను కేటాయించి కౌన్సిలింగ్ నిర్వహించారు. కానీ జిల్లాలో మాత్రం బదిలీల ప్రక్రియను కమిషనర్ల చేతికి అప్పగించారన్న వాదనలు న్నాయి. దీంతో తెనాలిలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కమిషనర్ ఇష్టానుసారం వ్యవహరి ంచారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో ఉద్యోగి నుంచి మూడు ఆప్షన్లను సేకరించినా, ఆ మూడు ప్రాంతాలు కాదని కమిషనర్ ఇష్ట ప్రకారం ఏదో ఒక వార్డుకు బదిలీ చేశారని, గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ కు సన్ని హితంగా ఉన్న వారిపై వివక్ష ప్రదర్శించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక వికలాంగులకు ప్రాధాన్యత నివ్వాల్సి ఉండగా ఓ వార్డులో డేటా ప్రాసెసింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న వికలాంగ మహిళకు సైతం ఆమె కోరిన ఆప్షన్లలో ప్రాధాన్యత నివ్వలేదని తెలిసింది. బదిలీల ప్రక్రియ పూర్తయిన

తెనాలి అయితా నగర్లో వార్డు సచివాలయాలు

తర్వాత మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది. ఆమేరకు కమిషనర్ నివేదిక రీజనల్ డైరెక్టర్కు పంపించాలి. అన్ని మున్సిపాలిటీలలో రీజనల్ డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు వెలువడినప్పటికీ, తెనాలి మునిసి పాలిటీలో అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది. ఇప్పటికీ రీజనల్ డైరెక్టర్కు ప్రతిపాదనలే పంప లేదని తెలుస్తుంది. బదిలీ ఉత్తర్వులపై గోప్యత పాటిస్తున్నారు. దీంతో ఉద్యోగులలో తీవ్ర ఆందో ళన నెలకొంది. రాజకీయ నాయకుల సిఫార సులకు పెద్దపీట వేశారని, అలాగే ఆర్థిక లావా దేవీలు కూడా జరిగిన నేపథ్యంలో బదిలీల నిబంధనలకు తూట్లు పొడిచారని ఆరోపిస్తున్నారు.

ఆరోపణలు అవాస్తవం

-వి లక్ష్మీపతి, కమిషనర్ (ఎఫ్‌ఎసి), తెనాలి

అన్ని ప్రాంతాలతో పాటు తెనాలి పురపాలక సంఘంలో కూడా బదిలీల ప్రక్రియ పూర్తయింది. ఒకటి ఒకరిద్దరి పోస్టింగ్ విషయములో సాంకేతిక సమస్య తలెత్తినా అవి కూడా సరిచేసి బుధవారం ఉత్తర్వులు జారీ చేశాం. ఉద్యోగుల నుంచి మూడు ఆప్షన్లు తీసుకున్న మాట వాస్తవమే. కానీ ప్రాధాన్యత క్రమంలో అవి దక్కని వారికి సమీపంలోని సచివా లయంలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. దీనిలో ఎలాంటి అపోహలకు, అవకతవకలకు తావులేదు.

అవుట్‌ఫాల్ డ్రైన్లు శుభ్రం చేయాలి

ప్రజాశక్తి-గుంంటూరు

గుంటూరు నగరంలో ప్రధానంగా శివారు ప్రాంతాల్లో అవుట్ ఫాల్‌డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అంతర్గత డ్రైన్‌లు మేజర్ డ్రైన్లలో కలిసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెష్‌ల వద్ద నిలిచే వ్యర్థాలను తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ రెడ్డిపాలెం, విఘ్నేశ నగర్, పోస్టల్‌కాలనీ, వర్కర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివద్ధి, పారిశుధ్య పనులనుబ డ్రోన్ ద్వారా పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, కార్పొరేటర్ కె.రంగారెడ్డి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అలవాల రాధికకు వెండింగ్ ఐడి కార్డు అందజేత

ప్రజాశక్తి-గుంటూరు

జిజిహెచ్ ఎదుట జీవనోపాధి కోసం టిఫిన్ బండి ఏర్పాటుకు స్థలం కేటాయించిన అలవాల రాధికకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ చేతులమీదుగా వెండింగ్ ఐడి కార్డును అందచేశారు. అర్జీ అందించిన తక్కువ వ్యవధిలోనే వ్యాపారానికి స్థలం చూపి, గుర్తింపు కార్డ్‌ను కూడా అందించిన నగరపాలక సంస్థకు రాధిక కృతజ్ఞతలు తెలిపారు.

కోలాహలంగా సుపరిపాలనలో తొలి అడుగు

49వ డివిజన్ లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు 49వ డివిజన్ లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం బుధవారం కోలాహలంగా ప్రారంభమయింది, ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు ఇచ్చి వాటిని వివరించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము గడపగడపకు తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ, ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు, నేడు వాటిని నెరవేర్చి, తిరిగి ఈ డివిజన్ లో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తల్లికి వందనం ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేసి తల్లులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. వైసిపి యువతను గంజాయికి బానిసను చేయటమే కాక, కల్తీ మద్యాన్ని ప్రజలకి తాగించి, వారి రక్తాన్ని జగన్ రెడ్డి తాగారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. వైసిపి ఇష్టానుసారం ప్రజలని తీవ్ర ఇబ్బందులకు గురి

చేసింది. అర్హులయిన వారిని అనర్హులుగా చేసి, తమ పార్టీ సానుభూతి పరులకు దోచి పెట్టి, సచివాలయ ఉద్యోగులను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని నియంత పాలనను తలపించేలా చేసిన వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారు. టిడిపి నాయకులు సింహాద్రి కనకాచారి, మద్దిరాల మ్యాని, తెలగతోటి సుధీర్, శుకవాసి శ్రీనివాస్, మానుకొండ శివ ప్రసాద్, మల్లె ఈశ్వర్, తాళ్ల వెంకటేష్ యాదవ్, ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, రావిపాటి సాయి పాల్గొన్నారు.